ముష్టిలో వీరముష్టి—!

"అమ్మా ఒక్కకానీ దయచేయండమ్మా"

"ఈ యింట్లో అమ్మలెవరూలేరు; దయచెయ్."

"బాబయ్యా! ఒక్కకానీ బాబయ్యా! బాబులు చేసే కరుమల్లో ఎన్నోవంతుబాబయ్యా! ఒక్కకానీ మరి పేరుసెప్పకుని యీపాణి సుఖిస్తాది."

"ఓహో! బాగుంది. ఆలాంటి కాస్లు నాలుగైతే ఓఅణా ఆ అణాలో పదహారైతే రూపాయి యీప్రాణి, ఆప్రాణి సుఖిస్తుందని జేబులుదులుపుతే, నా ప్రాణేమవుతుంది?" స్నేహితుడు నవ్వలా! పైకి చూస్తూ జేబులుతడుముకుంటున్నాడు. పరుగిడుతున్న నిరాశలో ఆశ వక్కమారు తొంగిచూసింది కుర్రాడిముఖంలో. ఆ లోతుగా కుదించుకుపోయిన కళ్ళలోకి నీరసించి, శుష్కించిన ఆ ముఖంలోకి ఎక్కడ్నించో పాలిపోయిన చిరునవ్వు తొంగిచూసింది. అంతా ఒక్క క్షణంలో. స్నేహితుడు, అతిదయతో బేడకానుతీసి, వాడిన తోటకూరకాడల్లాంటి చేతుల్లోపెట్టి ఆరుకాస్లు తిరిగి యిమ్మన్నాడు. తేలిపోతున్న ఆ వేళ్లు గబగబా ఆబేడ చిల్లరలోను ఆరుకాస్లేరిచ్చాయి. లేనిశక్తి పుట్టింది మారుకుర్రాడి వంట్లో. హోటల్‌కి పరుగెత్తి బేడకి తినుబండారాలు తీసుకున్నాడు, దూరంగా చెట్టుకింద తమ్ముడిని డొక్కలోవేసుకుని పడుకున్న అమ్మకిద్దామని.

తన సంపాదనచూస్తే అమ్మ ఎంతసంతోషిస్తుందో .. ఛెళ్లుమని లెంపకాయపడింది! "దొంగ వెధవా! సత్తుబేడ తోనేద్దామని చూస్తున్నావా!" అని పొట్లాలు లాక్కుంటూ హోటల్ అయ్యర్ గర్జించేడు అపశృతిలో. మెట్లుదిగుతూకుర్రాడు బుర్రెత్తిచూసేడు. ఇందాకా అర్ధణా దానంచేసిన దానకర్ణుడు విలాసంగా సిగరెట్టు కాలుస్తున్నాడు!!! 'ముష్టిలో వీరముష్టి' అనుకున్నాడు కుర్రాడు.

ముళ్లపూడి వెంకట్రమణ

[ఈ కథకుడు కేసరీహైస్కూల్లో విద్యార్థి. కొన్నిచిన్నకథ లిట్టివిన్నాసి ఆసంపుటాన్ని 19-4-48 న జరిగిన కేసరీహైస్కూలు వార్షికోత్సవం రోజున శ్రీ కేసరిగారికి అంకితంచేశాడు. వాటినిలాగే క్రమంగా గృహలక్ష్మిలో ప్రకటిస్తాము.

సం॥]